# నహూము

1 నీనెవెనుగూర్చిన దేవోక్తి, ఎల్కోషువాడగు నహూ
మునకు కలిగిన దర్శనమును వివరించు గ్రంథము.
2 యెహోవా రోషముగలవాడై ప్రతికారము చేయు
వాడు, యెహోవా ప్రతికారముచేయును; ఆయన
మహోగ్రతగలవాడు, యెహోవా తన శత్రువులకు
ప్రతికారము చేయును, తనకు విరోధులైన వారిమీద
3 కోపముంచుకొనును.। యెహోవా దీర్ఘశాంతుడు, మహా
బలముగలవాడు, ఆయన దోషులను నిర్దోషులుగా
ఎంచడు, యెహోవా తుపానులోను సుడిగాలిలోను
వచ్చువాడు; మేఘములు ఆయనకు పాదధూళిగా
4 నున్నవి.। ఆయన సముద్రమును గద్దించి ఆరిపోజే
యును, నదులన్నిటిని ఆయన యెండిపోజేయును,
బాషానును కర్మెలును వాడి పోవును లెబానోను
5 పుష్పము వాడిపోవును.। ఆయనకు భయపడి పర్వత
ములు కంపించును, కొండలు కరిగిపోవును, ఆయన
యెదుట భూమి కంపించును, లోకమును అందలి నివా
6 సులందరును వణకుదురు.। ఆయన ఉగ్రతను సహింప
గలవాడెవడు? ఆయన కోపాగ్నియెదుట నిలువగల
వాడెవడు? ఆయన కోపము అగ్నివలె పారును, ఆయన
7 కొండలను కొట్టగా అవి బద్దలగును.। యెహోవా ఉత్త
ముడు, శ్రమ దినమందు ఆయన ఆశ్రయదుర్గము,
తన యందు నమ్మికయుంచువారిని ఆయన ఎరుగును.।
8 ప్రళయ జలమువలె ఆయన ఆ పురస్థానమును నిర్మూ
లము చేయును, తన శత్రువులు అంధకారములో
9 దిగువరకు ఆయన వారిని తరుమును.। యెహోవాను
గూర్చి మీ దురాలోచన యేమి? బాధ రెండవమారు
రాకుండ ఆయన బొత్తిగా దానిని నివారణచేయును.।
10 ముండ్లకంపవలె శత్రువులు కూడినను వారు ద్రాక్షా
రసము త్రాగి మత్తులైనను ఎండి పోయిన చెత్తవలె
11 కాలిపోవుదురు.। నీనెవే, యెహోవా మీద దురాలోచన
చేసి వ్యర్థమైనవాటిని బోధించినవాడొకడు నీలోనుండి
12 బయలుదేరియున్నాడు.। యెహోవా సెలవిచ్చునదే
మనగా—వారు విస్తారజనమై పూర్ణ బలము కలిగి
యున్నను కోతయందైనట్లు వారు కోయబడి నిర్మూల
మగుదురు; నేను నిన్ను బాధ పరచితినే, నేను నిన్నిక
13 బాధపెట్టను.। వారి కాడిమ్రాను నీమీద ఇక మోపకుండ
నేను దాని విరుగగొట్టుదును, వారి కట్లను నేను తెంపు
14 దును.। నీనెవే, యెహోవా నిన్ను బట్టి ఆజ్ఞ ఇచ్చున
దేమనగా—నీ పేరు పెట్టుకొనువారు ఇకను పుట్టక
యుందురు, నీ దేవతాలయములో చెక్కబడిన విగ్ర
హమేగాని పోతపోసిన ప్రతిమయేగాని యొకటియు
లేకుండ అన్నిటిని నాశనముచేతును. నీవు పనికిమాలిన
వాడవు గనుక నేను నీకు సమాధి సిద్ధపరచుచున్నాను.।
సువార్త ప్రకటించుచు సమాధాన వర్తమానము తెలియ 15
జేయువాని పాదములు పర్వతములమీద కనబడు
చున్నవి. యూదా, నీ పండుగల నాచరింపుము, నీ
మ్రొక్కుబళ్లను చెల్లింపుము. వ్యర్థుడు నీ మధ్య నిక
సంచరించడు, వాడు బొత్తిగా నాశనమాయెను.
లయకర్త నీమీదికి వచ్చుచున్నాడు, నీ దుర్గమునకు 2
కావలికాయుము, మార్గములో కావలియుండుము,
నడుము బిగించుకొని బహు బలముగా ఎదిరించుము,।
దోచుకొనువారు వారిని దోపుడుసొమ్ముగా పట్టుకొని 2
నను, వారి ద్రాక్షావల్లులను నరికివేసినను, అతిశ
యాస్పదముగా ఇశ్రాయేలీయులకువలె యెహోవా
యాకోబు సంతతికి మరల అతిశయాస్పదముగా అను
గ్రహించును.। ఆయన బలాఢ్యుల డాళ్లు ఎరుపాయెను, 3
పరాక్రమశాలురు రక్తవర్ణపు వస్త్రములు ధరించుకొని
యున్నారు, ఆయన సైన్యము వ్యూహపరచిన దినమున
రథభూషణములు అగ్నివలె మెరయుచున్నవి, సరళ
దారుమయమైన యీటెలు ఆడుచున్నవి;। వీధులలో 4
రథములు మిక్కిలి తొందరగా పోవుచున్నవి, రాజమార్గ
ములలో రథములు ఒకదానిమీద నొకటి పడుచు
పరుగెత్తుచున్నవి, అవి దివిటీలవలె కనబడుచున్నవి,
మెరుపులవలె అవి పరుగెత్తుచున్నవి.। రాజు తన పరా 5
క్రమశాలురను జ్ఞాపకము చేసికొనగా వారు నడుచుచు
పడిపోవుదురు, ప్రాకారమునకు పరుగెత్తి వచ్చి మ్రాను
సిద్ధపరచుదురు.। నదులదగ్గరనున్న గుమ్మములు 6
తెరువబడుచున్నవి, నగరుపడిపోవుచున్నది.। నిర్ణయ 7
మాయెను, అది దిగంబరమై కొనిపోబడుచున్నది,
గువ్వలు మూల్గునట్లు దాని దాసీలు రొమ్ము కొట్టు
కొనుచు మూల్గుచున్నారు.। కట్టబడినప్పటినుండి నీనెవె 8
పట్టణము నీటికొలనువలె ఉండెను; దాని జనులు
పారిపోవుచున్నారు; —నిలువుడి నిలువుడి అని పిలిచి
నను తిరిగి చూచువాడొకడును లేడు.। వెండి కొల్ల 9
పెట్టుడి, బంగారము కొల్లపెట్టుడి, అది సకలవిధము
లైన విచిత్రములగు ఉపకరణములతో నిండియున్నది,
అవి లెక్క లేక యున్నవి.। అది వట్టిదిగాను శూన్యము 10
గాను పాడుగాను అగుచున్నది, జనుల హృదయము
కరిగిపోవుచున్నది, మోకాళ్లు వణకుచున్నవి, అందరి
నడుములు బహుగా నొచ్చుచున్నవి, అందరి ముఖ

11 ములు తెల్లబోవుచున్నవి.। సింహముల గుహ యేమా
యెను? సింహపుపిల్లల మేతస్థలమేమాయెను? ఎవ
రును బెదరింపకుండ సింహమును ఆడు సింహమును
సింహపు పిల్లలును తిరుగులాడు స్థలమేమాయెను?।
12 తన పిల్లలకు కావలసినంత చీల్చివేయుచు, ఆడు
సింహములకును కావలసినంత గొంతుక నొక్కి
పట్టుచు, తన గుహలను ఎరతోను తన నివాసములను
వేటాడి పట్టిన యెరతోను నింపిన సింహమేమాయెను?।
13 నేను నీకు విరోధినై యున్నాను, వాటి పొగ పైకెక్కు
నట్లుగా నీ రథములను కాల్చివేసెదను, కత్తి నీ కొదమ
సింహములను మ్రింగివేయును, నీకిక దొరకకుండ
భూమిలోనుండి నీవు పట్టుకొనిన యెరను నేను తీసి
వేతును, నీ దూతల శబ్దము ఇక వినబడదు; ఇదే
సైన్యములకధిపతియగు యెహోవా వాక్కు.

3 నరహత్య చేసిన పట్టణమా, నీకు శ్రమ; అది ఎడ
తెగక యెర పట్టుకొనుచు మోసముతోను బలాత్కార
2 ముతోను నిండియున్నది.। సారథియొక్క చబుకు
ధ్వనియు చక్రములధ్వనియు గుఱ్ఱముల త్రొక్కుడు
ధ్వనియు వడిగా పరుగెత్తు రథములధ్వనియు విన
3 బడుచున్నవి.। రౌతులు వడిగా పరుగెత్తుచున్నారు,
ఖడ్గములు తళతళలాడుచున్నవి, ఈటెలు మెరయు
చున్నవి, చాలమంది హతమవుచున్నారు; చచ్చిన వారు
కుప్పలు కుప్పలుగా పడియున్నారు; పీనుగులకు
లెక్కయే లేదు, పీనుగులు కాలికి తగిలి జనులు తొట్రిల్లు
4 చున్నారు.। చక్కనిదానవై వేశ్యవై చిల్లంగి తనమందు
జ్ఞానముగల దానవై జారత్వముచేసి జనాంగములమీద
చిల్లంగితనము జరిగించి సంసారములను అమ్మివే
5 సినదానా,। నీవు చేసిన అధిక జారత్వమునుబట్టి
సైన్యములకు అధిపతియగు యెహోవా వాక్కు ఇదే—
నేను నీకు విరోధినైయున్నాను, నీ చెంగులు నీ ముఖ
ముమీదికెత్తి జనములకు నీ మానమును రాజ్యములకు
6 నీ యవమానమును నేను బయలు పరతును.। పది
మంది యెదుట నీమీద మాలిన్యమువేసి నిన్ను
7 అవమాన పరచెదను.। అప్పుడు నిన్ను చూచు వారం
దరు నీయొద్ద నుండి పారిపోయి —నీనెవె పాడైపోయెనే,
దానికొరకు అంగలార్చువా రెవరు? నిన్ను ఓదార్చు
వారిని ఎక్కడనుండి పిలుచు కొని వచ్చెదము
8 అందురు.। సముద్రమే తనకు ఆపు గాను సముద్రమే
తనకు ప్రాకారముగాను చేసికొని, బహు జనములచేత
చుట్టబడి నైలునది దగ్గర నుండిన నోఅమోను పట్టణ
ముకంటె నీవు విశేషమైన దానవా?। కూషీయులును 9
ఐగుప్తీయులును దాని శూరులైరి, వారు విస్తార
జనముగా నుండిరి, పూతువారును లూబీయులును
నీకు సహాయులై యుండిరి.। అయినను అది చెరపట్టబడి 10
కొనిపోబడెను, రాజమార్గముల మొగల యందు
శత్రువులు దానిలోని చిన్న పిల్లలను బండలకు వేసి
కొట్టి చంపిరి, దాని ఘనులమీద చీట్లువేసి దాని
ప్రధానుల నందరిని సంకెళ్లతో బంధించిరి.। నీవును 11
మత్తురాలవై దాగుకొందువు, శత్రువు వచ్చుట చూచి
ఆశ్రయదుర్గము వెదకుదువు.। అయితే నీ కోటలన్నియు 12
అకాలపు పండ్లు గల అంజూరపు చెట్లవలె ఉన్నవి;
ఒకడు వాటిని కదిలింపగానే పండ్లు తినవచ్చినవానినోట
పడును;। నీ జనులు స్త్రీలవంటివారైరి, నీ శత్రువులు 13
చొచ్చునట్లు నీ దేశపు గవునుల యడ్డకఱ్ఱలు తీయబడి
యున్నవి, అగ్ని నీ అడ్డగడియలను కాల్చుచున్నది.।
ముట్టడివేయు కాలమునకు నీళ్లు చేదుకొనుము, నీ 14
కోటలను బలపరచుము, జిగట మంటిలోనికి దిగి యిటు
కల బురదను త్రొక్కుము, ఆవములను సిద్ధపరచుము.।
అచ్చటనే అగ్ని నిన్ను కాల్చివేయును, ఖడ్గము నిన్ను 15
నాశనముచేయును, గొంగళిపురుగు తినివేయురీతిగా
అది నిన్ను తినివేయును, నీవు సంఖ్యకు గొంగళిపురు
గులంత విస్తారముగాను మిడుతలంత విస్తారము
గాను ఉండుము.। నీ వర్తకులు లెక్కకు ఆకాశ నక్షత్ర 16
ములకంటె ఎక్కువగానున్నను గొంగళి పురుగు వచ్చి
అంతయు నాకివేసి యెగిరిపోయెను.। నీవు ఏర్పరచిన 17
శూరులు మిడుతలంత విస్తారముగా నున్నారు, నీ
సైనికులు చలికాలమందు కంచెలలో దిగిన గొంగళి
పురుగులవలె నున్నారు. ఎండకాయగా అవి యెగిరి
పోవును, అవి ఎక్కడ వాలినది ఎవరికిని తెలియదు.।
అష్షూరు రాజా, నీ కాపరులు నిద్రపోయిరి, నీ ప్రధా 18
నులు పండుకొనిరి, నీ జనులు పర్వతములమీద చెదరి
పోయిరి, వారిని సమకూర్చువాడొకడును లేడు.। నీకు 19
తగిలిన దెబ్బ బహు చెడ్డది, నీ గాయమునకు చికిత్స
ఎవడును చేయజాలడు, జనులందరు ఎడతెగక నీచేత
హింసనొందిరి, నిన్నుగూర్చిన వార్త విను వారందరు
నీ విషయమై చప్పట్లు కొట్టుదురు.